క్లుప్తంగా

మహాత్ముడి జీవితచరిత్రను యువతకు తెలియజేయాలి



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్టు ప్రతినిధులు

చౌటుప్పల్ : గాంధీ మహాత్ముడి జీవితచరిత్రను నేటి యువతకు తెలియజేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌కు చెందిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్టు ప్రతినిధులు బుధవారం మంత్రిని హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కలిశారు. స్థానికంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను ప్రజలకు వివరించి చైతన్యం చేసేందుకు గ్లోబల్ ఫ్యామిలీ తమ కార్యక్రమాలను మరింత విస్తతం చేయాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, కోశాధికారి పోలోజు శ్రీలత, బొబ్బిళ్ల సంధ్య, రాజపేట శ్రీలత, రజిత పాల్గొన్నారు.

నేడు అవగాహన ర్యాలీ

భువనగిరి : కుష్టు వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ మనోహర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద ర్యాలీ ప్రారంభం అవుతుందని, వైద్యారోగ్య సిబ్బంది హాజరుకావాలని కోరారు.

నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

భువనగిరి : కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో బుధవారం నిరుద్యోగుల యువతకు ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మెడిప్లస్ కంపెనీలో 220 పోస్టులకు గాను 64 మంది హాజరైనట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 2018 నుంచి 49 జాబ్ మేళాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. 350 మందికి పైగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పారు.

దరఖాస్తుల స్వీకరణ

భువనగిరిటౌన్ : దివ్యాంగులకు ఆలింకో సంస్థ ఉచితంగా ఉపకరణాలు అందజేయనుందని, అర్హత కలిగిన వారినుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సీడీపీఓ శైలజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి ఐసీడీఎస్ పరిధిలోని దివ్యాంగులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

క్రీడోత్సవాలకు ఏర్పాట్లు



క్రీడా మైదానంలో టిప్పర్లతో మట్టి పోయిస్తున్న అధికారులు, నాయకులు

మోత్కూరు : వచ్చే నెల 8, 9, 10 తేదీల్లో మోత్కూరు ఉన్నత పాఠశాలలో, స్థానిక మినీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన క్రీడా పోటీలకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మైదానంలో మట్టి పోయించి చదును చేస్తున్నారు. క్రీడోత్సవాల ఏర్పాటు పనులను బుధవారం రాష్ట్ర ఆర్టీసీ వాలీబాల్ కోచ్ కృష్ణారెడ్డి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ సోమనర్సింహ రెడ్డి, నయిమ్, ఎంఈఓ టి.గోపాల్‌రెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి పరిశీలించారు. వారి వెంట అభినయ శ్రీనివాస్, ఎస్.ఎన్.చారి, అరవిందరాయుడు, అవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు, ఉయ్యాల అంజయ్య, రవి, ఉప్పలయ్య, జయ శ్రీ, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రు గౌడ్ ఉన్నారు.

దేవాలయ కమిటీ ఎన్నిక

రామన్నపేట : మండలంలోని సిరిపురం శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాపోలు రమేష్, కమిటీ సభ్యులుగా సూదిని చంద్రారెడ్డి, బల్గూరి లింగస్వామి, పబ్బు వెంకటేశం, మామిడి చందన ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్య కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డితో కలిసి ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి సుక్క శ్రవన్‌కుమార్, గంజి రమేష్, పన్న అమరేందర్, కూనూరు రమేష్, పున్న శేషాద్రి, పున్న వెంకటేశం, కూనూరు శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో పేదలకు అన్యాయం

ఆలేరురూరల్ : సంక్షేమ పథకాల అమలులో పేదలకు అన్యాయం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌల్ విమర్శించారు. బుధవారం ఆలేరు మండలం గుండ్లెగూడెంలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నిరుపేదలకు అందడం లేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అద్దెకు ఉండే కుటుంబాలను అనర్హులుగా గుర్తించడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో బొమ్మకంటి లక్ష్మినారాయణ, గ్యార అశోక్, భాస్కర్, పొన్న లక్ష్మయ్య, ఇసాక్ లక్ష్మి, రమేష్, నరసింహా, వెంకటేష్, కమలమ్మ పాల్గొన్నారు.

ఆఖరి మజిలీకి అవస్థలు

- భూదాన్‌పోచంపల్లిలో అసంపూర్తిగా వైకుంఠధామం
- బిల్లులు రాక రెండేళ్లుగా నిలిచిన పనులు
- దహన సంస్కారాలకు తప్పని తిప్పలు



అసంపూర్తిగా ఉన్న వైకుంఠధామం

భూదాన్‌పోచంపల్లి : పర్యాటక కేంద్రమైన భూదాన పోచంపల్లి పట్టణ కేంద్రంలో చేపట్టిన వైకుంఠ ధామం నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో పట్టణ కేంద్రంలో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేసేందుకు వారి కుటుంబ సభ్యులు, బంధువులకు ఇబ్బందులు తప్పడం లేదు. మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో 13వేల పైచిలుకు జనాభా, 4200 గృహాలు ఉన్నాయి. అయితే ఎస్సీతో పాటు ఒకటి రెండు కులాలు తప్పా అందరూ ఈ హిందూ శ్మశానవాటిలోనే దహన సంస్కారాలు నిర్వహించే వారు. అయితే ఈ హిందూ శ్మశానవాటిక స్థలంలో ఆధునిక హంగులతో వైకుంఠధామం నిర్మించేందుకు గత ప్రభుత్వం స్పెషల్‌ఫండ్ కింద కోటి రూపాయలను మంజూరు చేసింది. దీంతో టెండర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ వెంటనే వైకుంఠధామ పనులు చేపట్టారు. 40శాతం మేర పనులు పూర్తి చేశారు. కాగా చేపట్టిన పనులకు బిల్లులు రాకపోవడంతో నిర్మాణ నులను అర్ధాంతరంగా నిలిపివేశారు.

అసంపూర్తిగా పనులు...

వైకుంఠధామంలో రెండు బర్నింగ్ ఫ్లాట్‌ఫామ్‌లు, రెండు వెయిటింగ్ హాళ్లు, పూజా మండపం, 8 టాయ్‌లెట్లు, కట్టెలు భద్రపరిచే గది, ఆఫీస్ రూమ్, చుట్టు ప్రహరీ, ఫుట్‌పాత్, గ్రీనరీ, లైట్లు, స్నానాలు చేయడానికి నీటి సౌకర్యం, నల్లాలు ఏర్పాటు చేయాలి. కానీ ఇప్పటి వరకు కేవలం కట్టెలు భద్రపరిచే గదితో పాటు బర్నింగ్ ఫ్లాట్‌ఫామ్‌లు, వెయింటింగ్ హాలు స్లాబ్ పనులు వరకు మాత్రమే పూర్తయ్యాయి. గత కొంత కాలంగా నిర్మాణ పనులు నిలిచిపోవడంతో వైకుంఠధామం పరిసరా లు కంప చెట్లతో నిండిపోయాయి.

రోడ్ల పక్కనే దహన సంస్కారాలు

హిందూ శ్మశానవాటిలో చేపట్టిన వైకుంఠధామం పనులు పూర్తి చేయకపోవడంతో పట్టణంలో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు నిర్వహించేందుకు వారి కుటుంబ సభ్యులు, బంధువులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వ్యవసాయ భూములు ఉన్నవారు తమ సొంత భూముల వద్ద దహనసంస్కారాలు చేసుకుంటున్నారు. భూములు లేనివారు మార్కండేయ కాలనీ సమీపంలో పర్రె కాలువ వద్ద మెయిన్ రోడ్డు పక్కన దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. అయితే ఈ ప్రాంతంలో స్నానాలు చేయడానికి నీటి సదుపాయం.. నిలువ నీడ లేకపోవడంతో పాటు కరెంటు తదితర కనీస సౌకర్యాలు లేక దహన సంస్కారాలు చేయడానికి వచ్చిన బంధువులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే వైకుంఠధామం పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వైకుంఠధామం పనులు పూర్తిచేయాలి



వైకుంఠధామం పనులు పూర్తికాకపోవడంతో ఎవరైనా చనిపోతే దహనసంస్కారాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వ్యవసాయ భూములు ఉన్నవారు తమ సొంత భూముల వద్ద దహనసంస్కారాలు చేసుకుటుండగా..భూములు లేనివారు పర్రె కాలువ వద్ద రోడ్డు పక్కన దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వైకుంఠధామం పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం.

– ఏలే శ్రీనివాస్, భూదాన్‌పోచంపల్లి

భారతి సిమెంట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగవంతం



తాపీమేస్త్రీలకు ప్రమాద బీమా బాండ్లు అందజేస్తున్న నాగేశ్వరరావు

మోత్కూరు : సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదుగుతున్న భారతి సిమెంట్ అల్ట్రా ఫస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్‌ను తెలంగాణలో విడుదల చేసిందని, భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని ఆ సంస్థ మేనేజర్ వి.నాగేశ్వరరావు తెలిపారు. మోటకొండూర్ మండలం చాడలోని శ్రీ మహాలక్ష్మి స్టీల్ అండ్ సిమెంట్ షాపులో బుధవారం తాపీ మేస్త్రీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మంది తాపీ మేస్త్రీలకు భారతి సిమెంట్ ఉచిత ప్రమాద బీమా బాండ్లను అందజేశారు. అనంతరం టెక్నికల్ ఇంజనీర్ సాగర్‌రెడ్డి, మార్కెటింగ్ ఆఫీసర్ రజనీకాంత్ మాట్లాడుతూ మార్కెట్లో లభించే ఇతర సిమెంట్లతో పోలిస్తే భారతి అల్ట్రా ఫాస్ట్ అత్యాధునిక టెక్నాలజీతో తయారవుతుందన్నారు. భారతి సిమెంటు వేరే సిమెంటుతో పోల్చుకుంటే మూడు రెట్లు మెరుగైనదని తెలిపారు. జర్మనీ టెక్నాలజీ, రోబోటిక్ ల్యాబ్, టాంపరింగ్ ప్రూఫ్, బ్యాగు భారతి సిమెంటు వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందజేస్తామన్నారు. స్లాబ్, కాంక్రీట్ సమయంలో నిపుణులైన భారతి సిమెంటు ఇంజనీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయ పడతారన్నారు. కార్యక్రమంలో డీలర్ హరి, తాపీ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మోత్కూరు : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని ఎస్‌ఐ డి.నాగరాజు అన్నారు. బుధవారం మోత్కూరు షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఇంటర్నల్ షటిల్ పోటీలను ఎస్‌ఐ నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షటిల్ క్లబ్ అధ్యక్షుడు వెలిమినేటి జహంగీర్, కార్యదర్శి మద్ది సోమేశ్వర్, కోశాధికారి బయ్యని నర్సింహ, గౌరవ సలహాదారులు కె.వెంకటేశ్వర్లు, క్రీడాకారులు, క్లబ్ సభ్యులు రామచంద్రయ్య, లింగస్వామి, మర్రి అనిల్‌కుమార్, సోమయ్య, అన్నెపు యాకు, నర్సింహ, చొల్లేటి సోమేష్, సుమన్, సైమన్, మోత్కూరి రమేష్, సాయి, వెంకన్న పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో 2016–17 ఎస్సెస్సీ బ్యాచ్ ఆధ్వర్యంలో కత్తుల లింగరాజు జ్ఞాపకార్థం నిర్వహించిన కబడ్డీ పోటీలు ముగిశాయి. పోటీల్లో గెలుపొందిన వారికి కత్తుల శ్రీశైలం నర్సమ్మ దంపతులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసర్ల బీరప్ప, కడారి రమేష్, పూలపెల్లి సోమిరెడ్డి, వరిగడ్డి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం



భూదాన్‌పోచంపల్లి : డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి

భువనగిరి : ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కూనూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ట్రాఫిక్ పోలీస్‌ల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో భువనగిరి ఎస్‌హెచ్‌ఓ సంతోష్‌కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ పట్టణ చైర్మన్ వెల్లంకి పురుషోత్తంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్‌కుమార్, కందుల శ్రీనివాస్, చంద్రశేఖర్, బండారు రవివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో బుధవారం ఎస్‌ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అతివేగం, అజాగ్రత్తగా నడపడం వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించార అవగాహన సదస్సులో పలువురు పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరి పాటించాలని ఎస్‌ఐ నాగుల ఉపేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జాన్‌రెడ్డి, మధు, వంగాల మల్లేష్, జహంగీర్, రఘు, అంకుష్ తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



తాజా మాజీ కౌన్సిలర్, కో ఆప్షన్ సభ్యులను సన్మానిస్తున్న గోద శ్రీరాములు, నాయకులు

యాదగిరిగుట్ట: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఇటీవల పదవీ కాలం పూర్తి చేసుకున్న సీపీఐకి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బబ్బూరి మౌనిక శ్రీధర్, కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్యలను బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ కాలం అయిపోయిందని ఇంటికే పరిమితం కాకుండా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, కొల్లూరి రాజయ్య, ఆయా మండలాల కార్యదర్శులు కల్లెపల్లి మహేందర్, చిగుళ్ళ లింగం, గాదెగాని మాణిక్యం, సీపీఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బూరి శ్రీధర్, మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, పేరబోయిన బంగారు, రాయగిరి బాల కిషన్, ఆరె పుష్ప, మాటూరి మల్లయ్య, బండపల్లి నర్సయ్య, మూనుకుంట్ల నర్సమ్మ, రాజు, నర్సింహ, స్వామి, కిష్టయ్య, చందు నాయక్ పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా ఆర్యవైశ్య సంఘం



చెక్కు అందజేస్తున్న ఆర్యవైశ్యులు

మోత్కూరు : ఆపదలో ఉన్న వారికి ఆర్యవైశ్య సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం మోత్కూరు పట్టణ అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన సామిశెట్టి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు నలుగురు ఇటీవల మృతి చెందారు. బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్యవైశ్య సంఘం తరపున రూ.1.31లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, కోశాధికారి బుక్కా విశ్వనాథం, నాయకులు బుస్సా శ్రీనివాస్, గౌరు శ్రీనివాస్, గౌరు సత్యనారాయణ, రాపాక శంకర్, అనంతుల అశోక్, రాజేంద్రప్రసాద్, శ్యామ్‌శెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పుర్రు ముత్తయ్యకు రూ.5వేలు, సుర్కంటి కేశవరెడ్డికి రూ.10వేలు, ఇటీవల మృతిచెందిన లింగోజిగూడెం గ్రామానికి చెందిన పిల్ల మారయ్య కుటుంబానికి రూ. 15వేల చొప్పున బుధవారం రాజీవ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి ఎంఏ.ఖయ్యూం, సభ్యుడు నల్ల నర్సింహ, నాయకులు సుర్కంటి వెంకట్‌రెడ్డి, కొరగోని లింగస్వామి, ఊదరి నర్సింహ, ఎర్రగోని లింగస్వామి, బండమీది ఎల్లయ్య, వెంకటేశం, ఊదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, దయాకర్‌రెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

చౌటుప్పల్ : ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, 10వ వార్డు మాజీ కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణలను బుధవారం పట్టణ కేంద్రానికి చెందిన పలువురు సన్మానించారు. ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తుచేశారు. కార్యక్రమంలో గుజ్జుల సురేందర్‌రెడ్డి, అన్నెమోని గోవింద్, గుజ్జుల రవీందర్‌రెడ్డి, ఊడుగు శ్రీనివాస్, కె.వెంకటేశం, గంగరాములు, ఏ.వెంకటేశం, నర్సింహ్మ, కె.నర్సింహ, టి.వెంకటేశం, లింగస్వామి పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : తెలంగాణ పశు వైద్యాధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని బుధవారం కలెక్టర్ హనుమంతారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కృష్ణా, జేపీసీ ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, సీహెచ్ జగన్‌మోహన్ ప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, చంరారెడ్డి, ప్రత్యూష, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్‌ను తొలగించాలి

భూదాన్‌పోచంపల్లి : గుండాల మండలం సీతారాంపురం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఉన్న సస్పెన్షన్‌ను తొలగించాలని కోరుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ భాస్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు యాట రామచంద్రం, ఉపాధ్యక్షుడు జమ్ము శ్రీశైలం, రాచమల్ల రమేశ్, కింసారం శ్రీశైలం, చుక్క ప్రభాకర్, గుండ్ల అమృత, సంగెం బాలకృష్ణ పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

భువనగిరి : పట్టణ కేంద్రంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అమావాస్య అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి హనుమంతరావు, జోన్ చైర్మన్ ఆకుల రమేష్, మాజీ అధ్యక్షుడు పసునూరి మనోహర్, పాలకూర్తి వేణుమాదవ్, సభ్యులు శ్రీనివాస్, మల్లేష్, రవీందర్, శ్యామ్‌కుమార్, వినోద్, నరసింహ గౌడ్ కాలేరు లక్ష్మణ్ పలువురు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కోతులాపురంలో నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్య మన్నారు. ఈ కార్యక్రమంలో కురిమిద్దె గోపాల్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఉపాధి సిబ్బంది వినతి



వలిగొండ : ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధిహామీ సిబ్బంది



మోటకొండూర్ : ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది

వలిగొండ : పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పలువురు ఉపాధి హామీ సిబ్బంది బుధవారం ఎంపీడీఓ జితేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మూడు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పరుశురాం, విక్రమ్, వెంకటరెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, నాగార్జున, వెంకటేష్, మహేష్, కృష్ణ, హరిత, గణేష్, యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న సిబ్బందికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పలువురు బుధవారం ఎంపీడీఓ ఇందిరకు వినతి పత్రం అందజేశారు. మూడు నెలలుగా వేతనాలు అందక ఆర్థికంగా ఇ బ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీఓ అరుణ కుమారి, ఈసీ గోవర్ధన్, టీఏలు మంగ, చంద్రమోహన్, స్వామి, సిద్దిమల్లేష్, అలివేలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉస్మాన్, రమేష్, యాకూబ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ సిబ్బంది బుధవారం ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్‌కు వినతి పత్రం అందజేశారు. గత మూడు నెలలుగా వేతనాలు అందక కుటుంబాలు గడిచే పరిస్థితి లేదన్నారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీలక్ష్మి, ఈసీ పుష్ప, టీఏలు హేమలత, ఉమారాణి, లలిత, బైరగోని రమేష్ గౌడ్, ధనవత్ రవి నాయక్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఇక్కత్ డిజైన్లను అరికట్టాలి



చేనేత సమస్యలను వినిపిస్తున్న చేనేత జాతీయ అవార్డు గ్రహీత తడక రమేశ్

భూదాన్‌పోచంపల్లి : భౌగోళిక గుర్తింపు(జీఐ) కలిగిన పోచంపల్లి ఇక్కత్ డిజైన్లు డుప్లికేషన్‌ను అరికట్టేందుకు కఠిన చట్టాలను అమలు చేయాలని కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కమిషనర్ డాక్టర్ బీనాకు చేనేత జాతీయ అవార్డుగ్రహీత తడక రమేశ్ విన్నవించారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర చేనేత, జౌళిమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తడక రమేశ్ పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి చేనేత వస్త్రోత్పత్తులకు మార్కెటింగ్ అవకాశం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ రంగసంస్థల్లోనూ చేనేత వస్త్రాలు ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వృత్తిపై ఆధారపడిన ప్రతి చేనేతకార్మికుడికి పెహచాన్ కార్డులు ఇవ్వాలని, నూలు సబ్సిడీ 30 శాతం వరకు పెంచాలని, రద్దు చేసిన హ్యాండ్లూమ్ బోర్డు, హెల్త్ ఇన్సురెన్స్ కార్డులను పునరుద్ధరించాలని, ముద్ర రుణాలను కోటి రూపాయల వరకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. పోచంపల్లికి మరింత గుర్తింపునిచ్చే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఒర్జినల్ పోచంపల్లి ఇక్కత్ చీర, మిల్లులో తయారవుతున్న ఇక్కత్‌ను పోలిన ప్రింటెడ్ చీరలను ప్రదర్శించారు. వాటిని అధికారులు పరిశీలించి డుప్లికేట్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

రైతులకు సాగు నీరందించాలి

చౌటుప్పల్ రూరల్: కరువు ప్రాంతాలుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి రైతులకు సాగు నీరు అందించాలని రిటైర్డ్ సాగునీటి ఈఈ మీరెడ్డి శ్యాంప్రసాద్ రెడ్డి, తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ కట్టా భగవంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లగిరి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆంథోళ్ మైసమ్మ జల సాధన సమితి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో 10గ్రామాల ప్రజలు సాగు నీరు లేక కరువుతో అల్లాడుతున్నారన్నారు. తీవ్రమైన నీటి ఎద్దడితో రైతులు పంటలు పండించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సాగు, తాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ ప్రాంతానికి ఎక్కడి నుంచి సాగునీరు తీసుకురావాలో అధ్యయనం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కొత్త పర్వతాలు, నాయకులు గోపి సుధాకర్, మాజీ సర్పంచ్ గుర్రం మోహన్‌రెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి,సుర్కంటి సత్తిరెడ్డి,రిక్కల జంగారెడ్డి,ఎల్మ కృష్ణారెడ్డి కందగట్ల మల్లారెడ్డి పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : అర్హులందరికీ ఇంటి స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 5న భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరిలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో బబ్బూరి అంజమ్మ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, దాసరి లక్ష్మయ్య, వెంకటరెడ్డి, షర్ఫుద్దీన్, చిక్క భిక్షపతి, కూరాకుల అబ్బులు, ఎస్కే అమీర్, బబ్బూరి అంజమ్మ పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం పద్మశాలీ సంఘం అధ్వర్యంలో కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, చింతకింది శ్రీధర్, శ్రీరామ్ సత్తయ్య, బింగి వైకుంఠం, బాల నరస య్య, రామకృష్ణంరాజు, భరత్ కుమార్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

భువనగిరి టౌన్ : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని విక్కి ఫ్లో స్వచ్ఛంద సంస్థ మేనేజర్ కె ప్రతిభ, ట్రైనర్ నవీన అన్నారు. బుధవారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడారు. మహిళలకు ఉచిత ఉపాధి శిక్షణ కోర్సులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, మెప్మా పీడీ రమేష్, కుంభం కీర్తి రెడ్డి తదితతరులు పాల్గొన్నారు.

కక్కిరేణిలో ఉచిత వైద్యశిబిరం

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ , హెల్ప్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఇండియా ప్రతినిధులు టి.శరదాక్, ఎతేంద్రయాదవ్, శ్రీకాంత్, పి.స్వప్న, శ్రీను, జె.మల్లిక, హరీష్‌కుమార్, మధు అదానీ గ్రూప్ ప్రతినిధులు ప్రభాకర్, రాజేశ్వర్, భాస్కర్, ప్రసాద్‌రెడ్డి, అశోక్, పర్మేష్, సామాజిక కార్యకర్త వేముల సైదులు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ఆలేరురూరల్ : విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలని మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ దాసరి మంజుల, ఐజిడి కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రదీప్, సత్యానంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివలింగానికి పూజలు



శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు

సంస్థాన్ నారాయణపురం: మౌని అమావాస్య పురస్కరించుకుని రాచకొండలోని జలాభిషేక శివలింగానికి బుధవారం భక్తులు పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

రేపట్నుంచి బ్రహ్మోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని పద్మశాలీల ఆరాధ్యదైవం శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయని దేవాలయ కమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

బీబీనగర్: మండలంలోని మహాదేవ్‌పురం గ్రామంలో గల శ్రీవేణుగోపాల స్వామి, ఉమామహేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల ఏ ర్పాట్లపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 25నుంచి 28వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ వెంకటేశం, ఆలయ చైర్మన్ శివారెడ్డి, ధర్మకర్తలు ప్రభాకర్, రవణమ్మ, రవిందర్, నగేష్, జస్వంత్‌సింగ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

గుండాల : మండలంలోని పాచిల్ల గ్రామ కట్ట మైసమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన రిటైర్డ్ లైన్‌మెన్ ఎలగందుల పుల్లయ్య తన కుమారుడు ఎలగందుల కిషోర్‌కుమార్ జ్ఞాపకార్థం బుధవారం రూ.1 లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో అత్తి భాస్కర్, పందుల వెంకటయ్య, శ్రీరాముల రాజు, యాదగిరి, ఉగ్గె సురేష్, అత్తి నరేష్, ఎలగందుల స్వామి, సోమయ్య పాల్గొన్నారు.

ఇందరమ్మ ఇళ్లు ఇవ్వాలి

ఆలేరురూరల్ : అర్హులందరికీ ఇందరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కనకయ్య, పరుశరాములు, రవి, పోతు ప్రవీణ్, సపంత్, భిక్షపతి, జానమ్మ, భవాని, స్వామి పాల్గొన్నారు.

గుండాల : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లా డారు. ఆయన వెంట సత్యనారాయణ, వెంకటయ్య పాల్గొన్నారు.

కమిటీల అనుమతులు లేకుండా పార్టీలో చేరితే గుర్తించం

మోత్కూరు : కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల కమిటీల అనుమతి లేకుండా పార్టీలో చేరే నాయకులు, కార్యకర్తలను గుర్తించబోమని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ అన్నారు. బుధవారం మోత్కూరు ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మొదటి నుంచి ఉన్న కార్యకర్తల, నాయకుల మ నోభా వాలు దెబ్బ తినకుండా పా ర్టీలోకి చేర్చుకోవాలని అన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ కె.వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ సమీర్, మాజీ ఎంపీటీసీ ముద్దం జయశ్రీ, నాయకులు పర్రెపాటి యుగేంధర్, మాజీ సర్పంచ్‌లు యా దయ్య, తండ సత్తయ్య, నర్సయ్య, కన క య్య, నర్సింహ, మెంట నగేష్, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

కళావేదిక ప్రారంభం

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఘంటా సోమిరెడ్డి రూ. 70లక్షలతో నిర్మించిన కళా వేదికను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. వెంకన్న ఉన్నారు.